

# TG GURUKUL CET 2017








# ప్రాస్పెక్టస్

www.tgcet.cgg.gov.in

# తెలంగాణ ప్రభుత్వం
# TREIS, SC, ST & BC సంక్షేమ
# గురుకుల విద్యాలయాలలో 2017-18
# విద్యాసంవత్సరమునకు 5వ తరగతిలో
# ప్రవేశమునకు ఉమ్మడి పరీక్ష
# (TG Gurukul CET-2017) ప్రాస్పెక్టస్

---

కేజి టూ పీ.జి. మిషన్‌లో భాగంగా బంగారు తెలంగాణ రూపొందించే క్రమంలో దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు మరియు ఇతర పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తును వేయడానికి ప్రభుత్వం వందలాదిగా గురుకులాలను స్థాపించి, సకల సౌకర్యాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తోంది. వివిధ శాఖల ఆధ్వర్యములోని గురుకుల పాఠశాలలు విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతూ 21వ శతాబ్దపు సవాళ్ళను సమర్ధవంతంగా ఎదుర్కొనేలా తర్ఫీదు ఇస్తున్నాయి.

**వివిధ ప్రభుత్వ శాఖలు నిర్వహిస్తున్న గురుకులాల ప్రత్యేకతలు :**

1. సమర్ధులు, సుదీర్ఘానుభవజ్ఞులు అయిన ఉపాధ్యాయులచే బోధన
2. 24 గం॥ ఉపాధ్యాయుల పర్యవేక్షణ.
3. ఐ.ఐ.టి, ఎంసెట్ లాంటి అనేక పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తూ ఉత్తమ ర్యాంకులతో ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థల్లో ప్రవేశాలు కల్పించుట.
4. పదుల సంఖ్యల్లో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎం.బి.బి.ఎస్.లో ప్రవేశాలు పొందేలా ఉత్తమ శిక్షణ.
5. సెంట్రల్ యూనివర్శిటీలు, టిస్స్ వంటి ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా పోటీ పరీక్షలకు వేసవి క్యాంపుల ద్వారా శిక్షణ.
6. విద్యార్థుల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి హౌస్ మాస్టర్ / హౌస్ పేరెంటు వ్యవస్థ.
7. పాఠ్యాంశాలతో పాటు సహ పాఠ్యాంశాలు, క్రీడలు మొ॥ వాటిపై ప్రత్యేక శ్రద్ధ
8. శారీరక విద్య (ఫిజికల్ ఎడ్యుకేషన్) యోగాలలో శిక్షణ
9. అన్ని ప్రభుత్వ పరీక్షల్లో అత్యధిక ఉత్తీర్ణతా శాతం.

## విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు : *

1. సన్నబియ్యంతో సహా అన్ని పోషక విలువలు ఉన్న చక్కటి రుచికరమైన ఆహారం అందించుట.
2. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల ఉచిత సరఫరా
3. విద్యార్థులకు స్టేషనరీ (పెన్నులు, పెన్సిల్స్, రికార్డు పుస్తకాలు, వగైరా) ఉచిత సరఫరా
4. 3 జతల స్కూల్ యూనిఫాం సరఫరా
5. పి.టి. డ్రెస్, ట్రాక్ సూట్, స్పోర్ట్స్ షూ మరియు ఇతర సౌకర్యాల కల్పన.
6. ప్లేట్, గ్లాస్, బెడ్‌షీట్, బ్లాంకెట్‌ల ఉచిత సరఫరా
7. విద్యార్థినీ, విద్యార్థులకు సబ్బుల కొనుగోలుకు పైసల పంపిణీ మొదలైనవి.

*పై సౌకర్యాలు అన్ని యాజమాన్యాలలోని గురుకుల పాఠశాలల్లో అందించేందుకు ప్రభుత్వస్థాయిలో కృషిజరుగుతున్నది.

## వివిధ గురుకులాలలో సీట్ల రిజర్వేషన్స్ ఈ విధంగా ఉంటాయి

| క్ర. సం. | సంస్థ పేరు | ఎస్సీ | బిసి-సి | ఎస్టీ | బిసి | ఇతరులు (ఇబిసి) | మైనారిటీ | అనాథ (ఆర్ఫన్) | పి.హెచ్.సి. | సైనికోద్యోగుల పిల్లలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు | 75% | 2% | 6% | 12% | 2% | 3% | - | - | - |
| 2 | గిరిజన సంక్షేమ గురుకులాలు | 12% | - | 80% | 5% | 3% | - | | | |
| 3 | బిసి సంక్షేమ గురుకుల పాఠశాలలు | 15% | 3% | 6% | 71% (ఏ-20% బి-28% డి-19% ఇ-4%) | 2% | - | 3% | - | - |
| 4 | టి.ఆర్.యి.ఐ.ఎస్. గురుకుల (జనరల్) పాఠశాలలు | 15% | - | 6% | 29% | 41% | - | 3% | 3% | 3% |
| 5 | టి.ఆర్.యి.ఐ.ఎస్. గురుకుల (మైనారిటి) పాఠశాలలు | 15% | - | 6% | - | - | 73% | 3% | 3% | - |

## గురుకులాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి సంబంధించిన సమాచారం :

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకుల విద్యాలయాల సంస్థ చే నడుపబడుచున్న (507 ) గురుకుల పాఠశాలలో 5వ తరగతి (ఇంగ్లీషు మీడియం - తెలంగాణ స్టేట్ సిలబస్) లో ప్రవేశానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రవేశ పరీక్ష తేది 09-04-2017 నాడు ఉదయం 11:00 గం॥ల నుండి మధ్యాహ్నము 1:00 గం॥ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించబడును.

### I) అర్హత :

1) వయస్సు :

ఎ) ఓ.సి. మరియు బి.సి. కులాలకు చెందినవారు 01-09-2006 మరియు 31-08-2008 మధ్య పుట్టి ఉండాలి (9 నుండి 11 సంవత్సరాల మధ్య వయస్సు ఉండవలెను).

బి) యస్.సి. మరియు యస్.టి.లకు చెందినవారు 01-09-2004 మరియు 31-08-2008 మధ్య పుట్టి ఉండాలి (9 నుండి 13 సంవత్సరాల మధ్య వయస్సు ఉండవలెను).

2) ఆదాయ పరిమితి : 2016-2017 సంవత్సరానికి విద్యార్థుల తల్లి, తండ్రుల / సంరక్షకుల సంవత్సరాదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.1,50,000/-, పట్టణ ప్రాంతంలో రూ.2,00,000/- మించి ఉండరాదు. సైనికోద్యోగుల పిల్లలకు ఆదాయ పరిమితి నిబంధన వర్తించదు.

3) 2016-17 విద్యాసంవత్సరంలో నిరవధికంగా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 4వ తగరతి చదువుతూ ఉండాలి.

## II) పాఠశాలలో ప్రవేశము :

1) విద్యార్థుల ఎంపికకు ప్రతి జిల్లా ఒక యూనిట్‌గా పరిగణింప బడుతుంది.

2) కొడిపల్లి (మెదక్ జిల్లా) పాఠశాలలో ప్రవేశమునకు తెలంగాణలోని 31 జిల్లాల మత్స్యకార వృత్తికి చెందిన విద్యార్థులు అందరూ అర్హులు.

3) సర్వేల్ (నల్గొండ జిల్లా) రీజనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో ప్రవేశానికి, తెలంగాణలోని 31 జిల్లాలవారు అర్హులు. ఈ పాఠశాలలలో ప్రవేశానికి అభ్యర్థి ప్రతిభ, రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రవేశాలు కల్పిస్తారు.

4) జిల్లా వారిగా ఆ జిల్లాలో చదువుచున్న విద్యార్థులకు ప్రవేశానికి అర్హతగల గురుకుల పాఠశాలల వివరములు యాజమాన్యాల వారీగా పట్టిక (1) లో ఇవ్వబడినవి.

## III) ప్రవేశ పరీక్ష :

1) ప్రవేశ పరీక్ష 1. తెలుగు, 2. ఇంగ్లీషు, 3. లెక్కలు మరియు 4. పరిసరాల విజ్ఞానములలో 4వ తరగతి స్థాయిలో 2 గం॥ల వ్యవధిలో 100 మార్కులకు అబ్జెక్టివ్ టైపులో ఉంటుంది (తెలుగు-25, ఇంగ్లీషు-25, లెక్కలు-25 మరియు పరిసరాల విజ్ఞానము-25 మార్కులతో).

2) ఓ.యం.ఆర్. షీట్‌లో జవాబులు గుర్తించు పద్ధతిలో వుంటుంది.

3) విద్యార్థులకోసం నమూనా ప్రశ్నాపత్రము మరియు నమూనా ఓ.యం.ఆర్. జవాబు పత్రములు పట్టిక (2) మరియు పట్టిక (3) నందు ఇవ్వబడినవి.

4) పరీక్ష ప్రశ్నపత్రము తెలుగు, ఇంగ్లీషు మరియు ఉర్దూ మీడియాలలో ఉంటుంది,

## IV) పరీక్ష కేంద్రాలు :

జిల్లా కేంద్రాలలో సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారిచే నిర్ణయించబడిన పరీక్ష కేంద్రాలలో వారి నిర్వహణలోనే పరీక్ష జరుగుతుంది. జిల్లాల వారిగా పరీక్షా కేంద్రాల వివరాలు పట్టిక (4)లో ఇవ్వబడినవి.

## V) పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపిక విధానం :

1) ప్రవేశ పరీక్షలో ప్రతిభ

2) రిజర్వేషన్, (రిజర్వేషన్ వివరాల పట్టిక (5) నందు ఇవ్వబడినవి).

3) స్థానికత

4) ప్రత్యేక కేటగిరి, (మైనారిటీలు / అనాధ బాలబాలికలు/ సైనికోద్యోగుల పిల్లలు)

5) విద్యార్థుల ఎంపికలో సమానమైన ర్యాంకు ఒకరికంటే ఎక్కువమందికి వచ్చినప్పుడు, పుట్టినతేది, గణితంలో మార్కులు, పరిసరాల విజ్ఞానంలో పొందిన మార్కులను పరిగణలోకి తీసుకుంటారు.

6) ఫిజికల్లీహ్యాండీక్యాప్డ్ (వికలాంగులు), సైనికోద్యోగుల పిల్లలకు సంబంధించిన రిజర్వేషన్‌లు ఆ యా కులానికి చెందిన రిజర్వేషన్ కోటాలోనే ఉంటుంది.

7) ఏదేని ఒక రిజర్వేషన్ కేటగిరిలో అభ్యర్థులు లేనియెడల, అట్టి రిజర్వేషన్ ఖాళీలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం తదుపరి రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులకు కేటాయిస్తారు.

8) ప్రత్యేక కేటగిరీలకు సంబంధించిన (అంగవైకల్య, అనాధ, సైనికోద్యోగుల పిల్లలు) ఖాళీలు మిగిలినచో అట్టి ఖాళీలను మెరిట్ ప్రాతిపదికన ప్రభుత్వ సూచనల ప్రకారం కేటాయిస్తారు.

9) జిల్లాల వారిగా పాఠశాలల వివరాలు, ఆ పాఠశాలల్లో ప్రవేశానికి అర్హతగల జిల్లాలు పట్టిక (1) నందు ఇవ్వబడినవి.

10) ఎంపికైన అభ్యర్థులు ప్రవేశానికి ఏ కారణం చేతనైనా అర్హులు కానిచో, అట్టి ప్రవేశాన్ని నిరాకరించుటకు కన్వీనర్ గారికి అధికారం ఉంది.

## VI ) దరఖాస్తు చేయు విధానం :

1) అభ్యర్థులు పై అర్హతలు పరిశీలించుకొని సంతృప్తిచెందిన తరువాత **http:/tgcet.cgg.gov.in** సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా ప్రాధమిక వివరాలు (1. అభ్యర్థిపేరు, 2. పుట్టిన తేది, 3. మొబైల్ నెం., 4. ఏ జిల్లాకు చెందిన వారు, 5. ఆధార్ కార్డ్ నెంబరు నమోదు చేసి మరియు రూ.30 (ముప్పై రూపాయలు) నెట్ బ్యాంకింగ్ / క్రెడిట్ కార్డ్ / డెబిట్ కార్డ్ ద్వారా చెల్లించిన తరువాత ఒక రిఫరెన్స్ ఐడి నెంబరుఇవ్వబడుతుంది. వెంటనే దరఖాస్తు ఫారం కనపడుతుంది. ఆ ఫారంలో అన్ని వివరాలు నింపి హాల్ టికెట్ వెంటనే పొందవచ్చును.

2) ఏ కారణంచేతనైనా (కరెంట్ పోవడం / సిస్టమ్ పనిచేయకపోవడం మొదలగునవి) వెంటనే దరఖాస్తు నింపలేనియెడల ఆ తరువాత ఎప్పుడైనా దరఖాస్తు రిఫరెన్స్ ఐడి నెంబర్, పుట్టిన తేదీ వివరాలతో దరఖాస్తు నింపి హాల్ టికెట్ పొందవచ్చును.

3) రిఫరెన్స్ ఐడి నెంబర్ పొందినంత మాత్రాన దరఖాస్తు చేసుకున్నట్లు కాదు. అది కేవలం దరఖాస్తు రుసుము చెల్లించనట్లు తెలియజేయు నెంబరు మాత్రమే.

4) గడువు : ఆన్‌లైన్ ద్వారా తేది : 17-02-2017 నుండి 16-03-2017 వరకు దరఖాస్తు చేసుకోవచ్చును.

5) ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపిన వెంటనే హాల్ టికెట్ వస్తుంది, నింపిన దరఖాస్తు నమూనా కాపీని, హాల్‌టికెట్‌ను ప్రింట్ తీసుకొని ఉంచుకోవాలి.

6) దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా నింపడానికి ఒక పాస్‌పోర్ట్ సైజుఫోటోను కూడా తీసుకొని వెళ్ళాలి. ఫోటోను విద్యార్థి సంతకంతో స్కాన్‌చేసి ఆన్‌లైన్‌లో చూపిన విధముగా అప్‌లోడ్ చేయువలెను.

7) దరఖాస్తు చేయుసమయానికి అభ్యర్థివద్ద కుల ధృవీకరణ, పుట్టినతేది ధృవీకరణ మరి యు ఆదాయ ధృవీకరణ మొదలగు పత్రాలు (ఒరిజినల్) పొందియుండాలి. ఒకవేళ దరఖాస్తు సమయానికి లేనియెడల అట్టి వారు పైన తెలిపిన ధృవీకరణ పత్రాలు ప్రవేశ సమయానికల్లా పొందియుండవలెను. ధృవపత్రాల ఒరిజినల్స్ ప్రవేశ సమయంలో సమర్పించాలి. లేనియెడల విద్యార్థి ఎంపిక రద్దు చేయబడును, ప్రవేశము కల్పించబడదు.

8) ఆన్‌లైన్‌లో కాక నేరుగా గురుకుల విద్యాలయాల సంస్థలకు గాని, గురుకుల పాఠశాలలకు గాని పంపిన దరఖాస్తులను పరిశీలించరు. అట్టి అభ్యర్థులను పరీక్షకు అనుమతించరు.

## V) దరఖాస్తు నింపుటలో అభ్యర్థులకు కొన్ని ముఖ్య సూచనలు :

1) పరీక్షా కేంద్రాన్ని ఎంచుకొనడానికి ముందు పరీక్షా కేంద్రాల పట్టికను చూసుకొని నింపాలి

2) పాస్‌పోర్ట్ సైజు ఫోటో (4.5 X 3.5) ను విద్యార్థి సంతకంతో సిద్ధంగా వుంచుకోవాలి

3) దరఖాస్తును నింపునపుడు అభ్యర్థి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయవలెను

4) దరఖాస్తు నింపుటలో జరుగు పొరపాట్లకు అభ్యర్థియే పూర్తి భాధ్యత వహించాలి

5) తదుపరి ఏ విధమైన మార్పులు చేయుబడవు

6) ఒకసారి దరఖాస్తు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తరువాత ఎలాంటి మార్పులకు తావులేదు. కావున దరఖాస్తు అప్‌లోడ్ చేయుటకు ముందే సరిచూచుకోవాలి

7) ప్రవేశ పరీక్షకు హాజరైనంత మాత్రాన ప్రవేశమునకు అర్హులుకారు.

**డా॥ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్**
ఐ.పీ.ఎస్.
సెక్రటరీ, టిఎస్‌డబ్లుఆర్ఇఐఎస్ /
కన్వీనర్, **TG Gurukul CET**-2017

టేబుల్ –2

## మాదిరి ప్రశ్నాపత్రము

**( TG Gurukul CET**-2017)

---

1) భారతదేశపు కరెన్సీ

ఎ) డాలర్ బి) యూరో సి) రూపాయి డి) టాకా

Currency of India is ?

A) Dollar B) Euro C) Rupee D) Taka

2) సముద్రాలన్నింటిలో పెద్దది ఏది ?

ఎ) ఫసిఫిక్ బి) ఇండియన్ సి) ఆర్కిటిక్ డి) అరేబియన్

Which is the largest Ocean ?

A) Pacific B) Indian C) Arctic D) Arebian

3) తెలంగాణ రాష్ట్ర రాజధాని

ఎ) విజయవాడ బి) హైదరాబాద్ సి) అమరావతి డి) వరంగల్

Which is the Capital of Telangana State

A) Vijayawada B) Hyderabad C) Amaravathi D) Warangal

4) నీటిపై ప్రయాణించే వాహనము

ఎ) ఓడ బి) కారు సి) విమానం డి) పైవేవీకావు

Vehicle that sails on water is …

A) Ship B) Car C) Aeroplane D) None of the above

5) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి

A) శ్రీ కల్వకుంట్ల చెన్నకేశవ రావు B) శ్రీ కల్వకుంట్ల చంద్రమోహన రావు

C) శ్రీ కొత్తకోట చంద్రశేఖర రెడ్డి D) శ్రీ కల్వకుంట్ల చంద్ర శేఖర రావు

Who is the Chief Minister Telangana State ?

A) Sri Kalvakuntla Chennakesava Rao B) Sri Kalvakuntla Chandramohan Rao

C) Sri Kottakota Chandrasekhar Reddy D) Sri Kalvakuntla Chandrasekhar Rao

6) రమేష్, సురేష్‌కు రూ. 427 చెల్లించాలి. ప్రస్తుతము రమేష్ దగ్గర రూ. 235 ఉన్నాయి. అయితే పూర్తిగా చెల్లించడానికి రమేష్‌కు ఇంకా ఎన్ని రూపాయలు అవసరము ఉన్నది ?

Ramesh has to pay Rs.427 to Suresh. Presently he has Rs.235. Still how much more money is required to clear is dues ?

A) 200 B) 195 C) 192 D) 202

7) 9807 సంఖ్య యొక్క విస్తరణ రూపము ?

Expanded form of number 9807 ?

A) 900 + 80 + 7 B) 9000 + 800 + 0+ 7

C) 9+8+0+7 D) 9+800+0+7

8) క్రింది పదములలో జంతువును సూచించే పదం ఏది ?

A) గొలుసు B) కుక్క C) సొరకాయ D) గులాబి

9) జ్వరము వచ్చిన వ్యక్తి ఎవరిని సంప్రదిస్తాడు ?

A) డాక్టర్ B) టీచర్ C) పూజారి D) ఇంజనీరు

10) Where did animals live ?

A) Village B) Field C) Forest D) Hay

11) What were the animals searching for ?

A) Pepsicola B) Clothing C) Tea D) Food

12) What is the opposite word of Honest ?

A) Fool B) Dishonest C) Humble D) Unhonest